క్లుప్తంగా

ఉపాధ్యాయుడికి వీడ్కోలు



వెంకటరమణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దొర్నిపాడు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ శుక్రవారం పదవీ విరమణ పొందడంతో హెచ్‌ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన బోధనను తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. ఎంఈఓ రామచంద్రయ్య, ఉపాధ్యాయులు గడ్డం చెన్నయ్య, నాగరాజు, జయలక్ష్మి, విశ్వనాథ్‌రెడ్డి, బాలకోటిరెడ్డి, రవి ప్రకాశ్, నాగర్జున గౌడ్, మౌలాలి, పీడీ దేవేంద్ర పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జడ్జి ఆర్‌వీవీఎస్ మురళీకృష్ణ

ఆళ్లగడ్డ: మే 15వ తేదీన నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్‌వీవీఎస్ మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక కోర్టు హాలులో పోలీసు అధికారులు, న్యాయవాదులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. ఏపీపీ సోమశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు గోపాల్‌రెడ్డి, నీలకంఠం, బివిసుబ్బారెడ్డి, రమణయ్య ఉన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆళ్లగడ్డ: అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి అన్నారు. వారోత్సవాల్లో భాగంగా డీజిల్ బంక్‌లో సిబ్బందికి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం పలు విన్యాసాలను సిబ్బంది ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో వచ్చే పొగలను ఎవరూ తేలిగ్గా తీసుకోకూడదన్నారు. పొగల మధ్య రెండు నిమిషాలు నిలబడినా ప్రమాదమేనని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నంద్యాల(అర్బన్): పట్టణంలోని వీసీ కాలనీ, ఎంఎస్ నగర్, సలీంనగర్, డేనియల్ పురం, ఆర్‌ఎస్ రోడ్డు, శ్యామకాల్వ సెంటర్, జ్ఞానాపురం తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవికుమార్ శుక్రవారం తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విద్యుత్ తీగల సవరణ తదితర పనుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అన్నదానం



భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేస్తున్న రైల్వే అధికారులు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక రైల్వే కాలనీలో వెలసిన శ్రీకోదండ రామాలయంలో రైల్వే రామాలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే డివిజన్ మెడికల్ ఆఫీసర్ జ్యోత్స్న ప్రియదర్శిని, రైల్వే అడిషనల్ డివిజనల్ ఇంజినీర్ తిరుమలరావు హాజరై ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. రంగయ్య, వెంకటేశ్వర్లు, హుసేనయ్య, చంద్రశేఖర్, ఆచారి పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రత్యేక చికిత్స అందించాలి



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ

నంద్యాల టౌన్ : గర్భిణులకు ప్రత్యేక చికిత్స అందించాలని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆర్‌ఎస్ రంగాపురం, తలముడిపి గ్రామాల ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో గర్భిణులు, నవజాత శిశువులకు అందించాల్సిన ప్రత్యేక చికిత్సలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీకాలు, రక్తహీనత కలుగకుండా తీసుకోవలసిన ఆహారం గురించి, శిశువు ఆరోగ్యమైన ఎదుగుదలకు పాటించవలసిన నియమాల గురించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఇమ్యూనేజేషన్ అధికారి లక్ష్మీప్రసన్న ఉన్నారు.

ఎన్నికల రథసారధులు

- షెడ్యూల్ మొదలు ఫలితాల వరకు కీలకంగా అధికారులు
- ఎన్నికల నిర్వహణకు పలు కమిటీలు
- జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ
- ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడటం వీరి బాధ్యత



ఎన్నికల అధికారులకు ప్రవర్తనా నియమావళి బుక్ అందజేస్తున్న ఆర్‌ఓ

ఆళ్లగడ్డ: ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఫలితాల వెల్లడి, విజేతలకు ధ్రువ పత్రాలు అందజేసే వరకు అధికారులు క్రియాశీలకం. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి స్థాయిలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రక్రియ ప్రశాంతంగా ముగించడంలో వారి కృషి అమోఘం. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించకుండా అనుక్షణం పర్యవేక్షించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో జిల్లా ఎన్నికల అధికారి నుంచి బీఎల్‌ఓ వరకు అందరూ కీలకమే. నామినేషన్ల స్వీకరణ నుంచి ఓటర్లు ప్రశాతంగా తమ ఓటును వినియోగించుకునే వాతవరణం కల్పించి ఫలితాలు వెల్లడించే వరకు ప్రతి విషయంలో అధికారుల పాత్ర కీలకం. షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి ఫలితాలు వెల్లడించే వరకు అధికారులంతా రథసారధులే.

➡ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి (ఏఆర్‌ఓ)..

నియోజకవర్గ స్థాయిలో ఆర్‌ఓకు సహాయాధికారిగా ఆయా మండల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఏఆర్‌ఓలుగా వ్యవహరిస్తారు. ఆర్‌ఓ బాధ్యతలను వీరు పంచుకుంటారు. ఆర్‌ఓకు అన్నివిధాలా సహాయం చేస్తూ ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతవరణంలో పూర్తయ్యేలా తోడ్పడతారు.

➡ ప్రిసైండింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు (పీఓ, ఏపీఓలు)..

ప్రతి పోలింగ్ బూత్‌కు ప్రిసైడింగ్ అధికారితో పాటు సహాయ ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. వారు పోలింగ్‌కు అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను బూత్‌కు తీసుకొస్తారు. పోలింగ్ అనంతరం వాటికి సీల్ వేసి స్ట్రాంగ్ రూంకు తరలించడం వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయి.

➡ సెక్టోరియల్ అధికారి..

ఆయా నియోజకవర్గాల పరిధిలో 9 నుంచి 10 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించేందుకు సెక్టోరియల్ అధికారిని నియమిస్తారు. పోలింగ్ బూత్‌లలో ప్రశాంతవంతమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటారు. అక్కడి పరిస్థితులను బట్టి 144 సెక్షన్ విధించే అధికారం కలిగి ఉంటారు.

➡ మైక్రో అబ్జర్వర్..

కేంద్ర ఎన్నికల సంఘానికి ఎన్నికల తీరు పర్యవేక్షణపై నివేదిక రూపొందించి పంపించేందుకు మైక్రో అబ్జర్వర్‌లను నియమిస్తారు. ప్రతి మండలానికి ఒకరు మాత్రమే ఉంటారు. వీరంతా ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

➡ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు..

నియోజకవర్గంలో మూడు నుంచి నాలుగు మండలాలకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఉంటుంది. వీరు ఆ పరిధిలో మద్యం, డబ్బు, ప్రలోభ పరిచేందుకు తరలించే సామగ్రి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేసి, స్వాధీనం చేసుకున్న సొమ్మును ఉన్నతాధికారులకు అప్పగిస్తారు.

➡ బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు)..

కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి దరఖాస్తులను అందజేయడం, స్వీకరించడం, ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా స్లిప్పులు పంపిణీ చేయడం, పోలింగ్ కేంద్రాల్లో వసతులు, సౌకర్యాల గురించి ఉన్నతాధికారులకు తెలియజేయడం, పోలింగ్ కేంద్రాల మార్పు వీరి బాధ్యత.

జిల్లా ఎన్నికల అధికారి..

జిల్లా ప్రధాన ఎన్నికల అధికారిగా సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణలో కీలక భూమిక పోషిస్తారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించటం, నామినేషన్ ప్రక్రియ, ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల్లో విధుల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయటం తదితర కార్యక్రమాల్లో ముఖ్యభూమిక పోషిస్తారు.

రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ)..

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం ఒక్కో నియోజకవర్గానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారిని నియమిస్తుంది. నియోజకవర్గాన్ని పర్యవేక్షించటం, మండలాల్లో విస్తృతంగా పర్యటించటం, నామినేషన్ ప్రక్రియ, ఓటర్ల జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల్లో విధులకు సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వటంతో పాటు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అనంతరం గెలుపొందిన అభ్యర్థికి ధ్రువ పత్రం అందజేసే కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆర్వోలుగా ఆయా జిల్లాల్లో ఉన్న రెవెన్యూ డివిజనల్ అధికారి, లేదా జాయింట్ కలెక్టర్‌లు ఆర్‌ఓలుగా వ్యవహరిస్తారు.

వలంటీర్ల రాజీనామా

గోస్పాడు: యాళ్లూరు గ్రామానికి చెందిన 13 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను శుక్రవారం ఎంపీడీఓ నాగఅనసూయకు అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. గౌతమ్‌రెడ్డి, సర్దార్‌హుసేన్, రవీంద్రారెడ్డి, కమాల్‌రాజ్, అనిల్‌కుమార్, శశికళ, నాగసాయి, వరప్రసాద ఆచారి పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామ సచివాలయం-2 పరిధిలోని తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన నలుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేసి పత్రాలను సచివాలయ కార్యదర్శి ఏసుదాస్, డీడీఓ ప్రదీప్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. వలంటీర్లు భారతి, రామాంజనేయులు, మహేశ్వరీ, ఈశ్వరమ్మ మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి పని చేస్తామని చెప్పారు.

రుద్రవరం: మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 19 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. మండల కేంద్రమైన రుద్రవరం నుంచి 1, మందలూరు-3, నర్సాపురం-7, శ్రీరంగాపురం-4, ఎర్రగుడిదిన్నెలో నలుగురు ప్రకారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రామచంద్రకు అందజేశారు.

నంద్యాల(సిటీ): పట్టణంలోని పలు వార్డు వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డికి అందజేశారు. 3వ వార్డుకు చెందిన 14 మంది, 11వ వార్డుకు సంబంధించి 19 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

వారంటీ లేని గ్యారెంటీలను నమ్మొద్దు

- సూపర్ సిక్స్ అంటూ టీడీపీ మోసపూరిత హామీలు
- ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల టౌన్: టీడీపీ ప్రచారం చేస్తున్న వారంటీ లేని గ్యారెంటీలను నమ్మవద్దని, చిన్న హామీలను నెరవేర్చలేక మేనిఫెస్టోని మాయం చేసిన వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని, నంద్యాలకు ఎన్‌ఎండీ ఫరూక్ ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిశోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని 21 వార్డు నూనెపల్లి హరిజనవాడ, బెన్నీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మాజీ కౌన్సిలర్ అమృతరాజు, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మే 13న జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తమను గెలిపించాలని పోచా, శిల్పా రవి ప్రజలను కోరారు. వారు మాట్లాడుతూ టీడీపీ పాలనను గుర్తుకు తెచ్చుకొని జగనన్న పాలనతో పోల్చుకోవాలని, ఇందులో మీకు ఎవరు మంచి చేశారో వారికే ఓటు వేయాలని చెప్పారు. ఇన్నేళ్ల చరిత్రలో అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనన్నారు. నంద్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి అక్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నవభారత్ హుసేన్, అయ్యప్ప శెట్టి, మనీష్, శివారెడ్డి ,రత్నబాబు చౌదరి, బాలపక్కీరయ్య, చెన్నకేశవ, శేషగిరిరావు, కాశి ,రవి, ఓబులేసు, భాస్కర్, చిన్న నాగన్న ,బాలస్వామి, బాలు,రాజు సుధాకర్ సుబ్బరాయుడు వెంకటేష్ నాగేశ్వరరావు కాశి చెంచయ్య సూరి అప్పన్న గౌడ్, నాగేంద్ర, దేవా, నరసింహులు, దేవి, కమలమ్మ, కనకమ్మ, విజయలక్ష్మి, జయమ్మ, చిన్న వ్యాపారస్తుల అధ్యక్షుడు సత్యం పాల్గొన్నారు.



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే శిల్పా,పక్కన ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టండి

నంద్యాల అర్బన్: పేదల అభ్యున్నతే లక్ష్యంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సుబ్బారెడ్డి పాలెం, చాపిరేవుల గ్రామాల్లో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పాలన కోసం మళ్లీ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ప్రజలకు మంచి చేయాల్సిన చంద్రబాబు పింఛనుదారుల ఉసురు పోసుకున్నారన్నారు. ఐదేళ్లుగా వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తున్నారని ప్రస్తుతం లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ దక్కకుండా అడ్డుపడ్డారన్నారు. మళ్లీ సేవలు ఇంటి వద్దకే అందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని చెప్పారు. నాయకులు ఎర్రబోలు గోవిందరెడ్డి, శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి,భూషణంరెడ్డి,బాలిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, విజయరాజు, ప్రకాశం, దిబ్బన్న,సుబ్బరాయుడు, సుబ్బారెడ్డిపాలెం సాంబిరెడ్డి, గంగిరెడ్డి, శేశిరెడ్డి, తిమ్మారెడ్డి, సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ విజయ్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ శశికళారెడ్డి, ఆకుమల్ల రహీం పాల్గొన్నారు.



మహిళల మద్దతు కోరుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

ఎన్నికల సమరానికి సిద్ధం కండి



ఉయ్యాలవాడలో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

ఉయ్యాలవాడ : మరో 24 రోజుల్లో జరగనున్న ఎన్నికల సమరానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సుద్దమల్ల, ఉయ్యాలవాడ, హరివరం గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంగా ఉండి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేలా ఓటర్లను చైతన్యం చేయాలని కోరారు. రోజుకు నాలుగు గంటలు కష్టపడితే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవచ్చన్నారు. విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్ రెడ్డి, గంగుల సుదర్శన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పల్లె మహేశ్వరరెడ్డి, రైతు సలహా మండలి చైర్మన్ పోచా రాధాకృష్ణారెడ్డి,ఎంపీటీసీ పెద్దపేరయ్య, సర్పంచ్‌లు మేకల ఓబులేస్, రామమద్దిలేటి రెడ్డి, నడిపెన్న, ఉప సర్పంచ్‌లు శ్రీనివాసులురెడ్డి, ఎర్రి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల రాఘవేంద్రారెడ్డి, నాయకులు ఎర్రి వెంకటస్వామిరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, గండా శంకర్‌రెడ్డి, శివనాగిరెడ్డి, సిద్ధి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ఆధ్వర్యంలో అర్హులందరికీ సంక్షేమం



ఓటు అభ్యర్థిస్తున్న అవంతికారెడ్డి

దొర్నిపాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాతే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోదరి అవంతికారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మిరెడ్డినగరం, అర్జునాపురం, క్రిష్టపాడు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడి, జెడ్పీటీసీ శకుంతల, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లక్కు చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, సర్పంచ్‌లు, లక్కు మాధవీ, మాధవీలత, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి ,దశరథరామిరెడ్డి, నర్సారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగమల్లయ్య, ఎం.భాస్కర్‌రెడ్డి, సంగన శ్రీనివాసుల రెడ్డి, అరటిపల్ల శ్రీనివాసరెడ్డి, ఆలమూరు శ్రీనివాసులు రెడ్డి, ఎం.పుల్లారెడ్డి, ఎంపీటీసీ పార్వతి, ప్రసాద్ రెడ్డి, చిన్నన్న, రాముడు, మల్లికార్జున, రాజు, సన్నన్న, పండుగాళ్ల బాషా, నర్సిరెడ్డి, రమణ పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి



ఎల్లావత్తులలో ఓటర్లను అభ్యర్థిస్తున్న గంగుల సారికారెడ్డి

రుద్రవరం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని గంగుల సారికా రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ఎల్లావత్తులలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ, జగనన్న పాలనను పోల్చి చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇందులో ప్రజలకు ఎవరు మంచి చేశారో గ్రహించాలని, అందరికీ మంచి చేసిన జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీటీసీ కాశన్న, నాయకులు కృష్ణమూర్తి,పుల్లయ్య, లక్ష్మీరెడ్డి, నరసింహుడు,వెంకటేష్,వినోద్, కో ఆప్షన్ సభ్యుడు మదార్ సాహెబ్ ఉన్నారు.

చేరికల్లో కూడా అబద్ధమేనా?



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శిరివెళ్ల: మండలంలోని కోటపాడులో వైఎస్సార్‌సీపీ నుంచి వంద కుటుంబాలు టీడీపీలో చేరాయనేది పూర్తిగా అబద్ధమని వైఎస్సార్‌సీపీ మండల కోశాధికారి వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్ఠి, సర్పంచు దూదేకుల ఉశేనిగుర్రప్ప అన్నారు. శుక్రవారం కోటపాడులో వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 18న కోటపాడులో మాజీ మంత్రి అఖిలప్రియ సమక్షంలో కేవలం 5, 6 కుటుంబాలు మాత్రమే ఆ పార్టీలో చేరాయన్నారు. ఆ కుటుంబాలు కూడా మూడేళ్లగా తమ పార్టీకి దూరంగా ఉంటున్నాయని చెప్పారు. పంచాయతీ ఎన్నికల సమయంలో వారు టీడీపీ తరపున ప్రచారం చేశారన్నారు. గ్రామం వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా ఉందని స్పష్టం చేశారు. చేరికల వ్యవహారంపై టీడీపీ తీరుపై గ్రామస్తులు నవ్వుకుంటున్నారన్నారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్ గురజాల మాధవరెడ్డి, మేర్వ రఘురాంరెడ్డి, మహేశ్వరరెడ్డి, బోయ విజయ్, షేక్షావలి,బబ్లు పాల్గొన్నారు.

నంద్యాల గడ్డ వైఎస్సార్‌సీపీ అడ్డా



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న నాగిని రవి సింగారెడ్డి

నంద్యాలటౌన్/ నంద్యాల(న్యూటౌన్): నంద్యాల గడ్డ వైఎస్సార్‌సీపీ అడ్డా అని మరోసారి నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందుకు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 16 , 24 వార్డుల్లో కౌన్సిలర్‌లు వాసగిరి విజయభాస్కర్, షేక్ షహనాజ్, ఇన్‌చార్జి షేక్ రహంతుల్లాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించినందుకు జగనన్న అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని, దీంతో జనం సంతోషంగా ఉన్నారని, ఆ సంతోషాన్ని కొనసాగించుకోవాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని చెప్పారు. పూర్ణిమ, నంద్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మునయ్య, అడ్వకేట్ శ్రీనివాసులు, కబీర్, కలాం, రామిరెడ్డి, ఫరూక్, హుకుం, గౌస్ లాజమ్, కడప బాషా, సుబ్బమ్మ పాల్గొన్నారు.


కేసు నమోదు

బొమ్మలసత్రం: నంద్యాల తాలుకా పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందమూరినగర్ సమీపంలో ఇతరుల స్థలానికి చెందిన భూమికి వేసిన కంచెను తొలగించి బెదిరింపులకు పాల్పడిన నేపథ్యంలో శుక్రవారం తాలుకా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు మహేశ్వరరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. నందమూరిగనర్‌లో 2021లో 27 సెంట్ల భూమిని కొనుగోలు చేశామన్నారు. పట్టణానికి చెందిన ఎస్‌డీపీఐ నాయకుడు కట్టమీది మహమ్మద్ యూనుస్ వద్ద సరైన పత్రాలు లేకపోయినా పలుమార్లు తమ భూమికి ఏర్పాటు చేసుకున్న కంచెను దౌర్జన్యంగా తొలగించారన్నారు. ఈక్రమంలో ఈనెల 16న జేసీబీతో కంచె తొలగిస్తుండగా అడ్డుకోగా.. ఈ భూమి తమకు విక్రయించాలని.. ఇంకోసారి ఇటువైపు వస్తే చంపుతానని, తాను బెదిరించారని ఆరోపించారు. దీంతో తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేయగా యూనుస్, మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు తాలుకా పోలీసులు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

చాగలమర్రి: మండలంలోని పెద్దబోధనం గ్రామానికి చెందిన నరసింహుడు నుంచి శుక్రవారం 24 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమణయ్య తెలిపారు. చాగలమర్రిలోని వైన్ షాపుల నుంచి 24 మద్యం బాటిళ్లు కొనుగోలు చేసి, అక్రమంగా విక్రయించడానికి తీసుకెళ్తుండగా సుభాషిణి ఫంక్షన్ హాల్ వద్ద పోలీసులు తనిఖీలు చేసి, బిల్లులు లేకుండా తీసుకెళ్తుండటంతో వాటిని స్వాధీనం చేసుకొని నరసింహను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వివరించారు.

పశుగ్రాసం దగ్ధం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రుద్రవరం: మండలంలోని ముకుందాపురం వద్ద శుక్రవారం విద్యుత్ తీగలు తగలడంతో అగ్ని ప్రమాదం సంభవించి పశుగ్రాసం దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కొద్ది రోజులుగా మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఓ వైపు కోతలు కోయగానే మరో వైపు ఆయా పొలాల్లోని గ్రాసాన్ని యంత్రాల ద్వారా చుట్టలుగా కట్టిస్తున్నారు. వాటిని ట్రాక్టరు, లారీల్లోకి చేర్చుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామ శివారులోని లక్ష్మిరెడ్డి పొలం నుంచి మైదుకూరుకు తరలించేందుకు గ్రాసాన్ని లారీలోకి చేర్చుకొని రోడ్డుపైకి వచ్చే సమయంలో తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు తగలడంతో నిప్పులు రాలి లారీపై పడి మంటలు చెలరేగాయి. వెంటనే కూలీలు పక్కనున్న పొలంలోని బోరు ద్వారా నీటితో మంటలు ఆర్పడానికి యత్నించినా అదుపులోకి రాలేదు. వెంటనే ఆళ్లగడ్డ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలు ఆర్పేలోపు గ్రాసం మొత్తం కాలిపోయింది. అలాగే మంటలకు లారీగా కొంతమేర కాలిపోయింది.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి



ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

బొమ్మలసత్రం: నంద్యాలలోని స్థానిక 12వ వార్డులో టీడీపీకి చెందిన 200 కుటుంబాలు మాజీమంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. షేక్ మాబాషా, షేక్ ఫైజుల్లా, షేక్ కలాం, అక్బర్, షేక్ మహమ్మద్, ఇలియాజ్, షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.